క్లుప్తంగా

దరఖాస్తుల ఆహ్వానం

న్యూశాయంపేట : మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్, ముస్లిం వెల్ఫేర్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో పేద మహిళలకు టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్ మూడు నెలల కోర్సుల్లో శిక్షణ పొందేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సంస్థ కార్యదర్శి సిరాజ్ అహ్మద్ మంగళవారం తెలిపారు. పూర్తి వివరాల కోసం 8074623561, 9849325271 నంబర్లలో సంప్రదించాలన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

కేయూ క్యాంపస్ : కాకతీయ యూనివర్సిటీలోని పరిపాలనా భవనంలో సెనేట్‌హాల్‌లో ఈనెల 28 ఉదయం 10 గంటలకు సమూహ–సెక్యూలర్ రైటర్స్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించబోయే తెలంగాణ రాష్ట్రస్థాయి సదస్సుకు సంబంధించిన పోస్టర్‌ను మంగళవారం వీసీ ఆచార్య తాటికొండ రమేష్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో కేయూ రిజిస్ట్రార్ ఆచార్య మల్లారెడ్డి, కేయూ తెలుగు విభాగం రిటైర్డ్ ఆచార్యులు కాత్యాయని విద్మహే, జాహ్నవి, హతిరాం, శ్రీకాంత్, రవీందర్, పాల్గొన్నారు.

టీచర్లకు సన్మానం

విద్యారణ్యపురి: ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఈ ఏడాదిలో ఉద్యోగ విరమణ పొందబోతున్న ఆంగ్లభాష ఉపాధ్యాయులు 23 మందికి ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి భీమారంలోని స్కిల్ స్పార్క్ ఇంటర్నేషనల్ పాఠశాలలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి రాంకిషన్‌రాజు, ఎల్టా రాష్ట్ర అధ్యక్షుడు టి వెంకటేశ్వర్‌రావు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు పూల శ్రీనివాస్ శాలువాలు కప్పి జ్ఞాపికలను అందజేశారు.

రెగ్యులరైజ్ చేయాలి

కేయూ క్యాంపస్: తెలంగాణా రాష్ట్రంలో విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న 1445 మంది కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకరావాలని తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్టు జేఏసీ చైర్మన్ డాక్టర్ శ్రీధర్‌కుమార్‌లోథ్ ఇతర బాధ్యులు మంగళవారం కేయూకు వచ్చిన సోషల్ డెమోక్రటిక్ ఫోరం, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళికి విన్నవించి వినతిపత్రం సమర్పించారు. మురళిని కలిసినవారిలో బాధ్యులు డాక్టర్ మధుకర్‌రావు, బ్రహ్మయ్య, రవీందర్, కుమార్ తదితరులు ఉన్నారు.

'జనజాతర'ను విజయవంతం చేయండి

హన్మకొండ చౌరస్తా: కాజీపేట మండలం మడికొండలో బుధవారం జరగనున్న జనజాతర భారీ బహిరంగ సభకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని వరంగల్ యూత్ కాంగ్రెస్ నాయకుడు అలువాల కార్తీక్ కోరారు. హనుమకొండ 9వ డివిజన్ ఇందిరానగర్‌లో మంగళవారం ముఖ్య కార్యకర్తలతో సమావేశమయ్యారు. సీఎం రేవంత్‌రెడ్డి హాజరయ్యే సభకు డివిజన్ నుంచి రెండువేల మందికి పైగా తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎండీ జాఫర్, ఎస్.రాజ్‌కుమార్, బీమా వినయ్, ఎం.వరుణ్, పాల్గొన్నారు.

బీజేవైఎం జిల్లా కమిటీ

హన్మకొండ: బీజేపీ అనుబంధ బీజేవైఎం హనుమకొండ జిల్లా కమిటీని పార్టీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, యువమోర్చా జిల్లా అధ్యక్షుడు తీగల భరత్ గౌడ్ ప్రకటించారు. జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎ.గౌతం, కె.హరీష్, డి.దేవరాజ్, శ్రీకాంత్, ఎ.అరవింద్, రాము, పి.సంతోష్ రావు, రాజు, రాహుల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా దివాకర్, శ్యాంసుందర్, నిఖిల్ చోప్రా, కార్యదర్శులుగా బాషబోయిన వినిత్, అశోక్, శ్రావణ్, శివ, అధికార ప్రతినిధులుగా బండి సురేష్, సాయికృష్ణ, నాగరాజు, కె.వెంకటరమణ, గుండెకారి శివకృష్ణ, వరంగల్ పశ్చిమ కన్వీనర్ అందె రవితేజ, పరకాల కన్వీనర్ బాలాజీ మురళీకృష్ణ, సోషల్ మీడియా కో కన్వీనర్‌గా తక్కళ్లపల్లి నిఖిల్‌రావు, కె.సాయి శివ, ఐటీ సెల్ కన్వీనర్‌గా ఇ.సురేష్, వరంగల్ వెస్ట్ కో కన్వీనర్‌గా జి.శివకుమార్, వర్ధన్నపేట కో కన్వీనర్‌గా రమా యాదవ్, పరకాల కోకన్వీనర్‌గా చంద్ర కిరణ్‌ను నియమించినట్లు తెలిపారు.

వ్యాయామం తప్పనిసరిగా చేయాలి

హన్మకొండ చౌరస్తా : ప్రతి రోజు 30 నిమిషాల పాటు సాధారణ వ్యాయామం తప్పనిసరిగా చేయాలని వైద్యశిబిరం నిర్వాహకుడు మధుకర్ సూచించారు. హనుమకొండ కాకాజీ కాలనీలోని ఏషియన్ రుమటాలజీ సెంటర్‌లో మంగళవారం నిర్వహించిన ఉచితవైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని ఆయన తెలిపారు. వైద్య శిబిరానికి 150 మంది రోగులు హాజరుకాగా డాక్టర్ వీ.సునీల్ వైద్యపరీక్షలు చేశారు. మోకాళ్ల, కీళ్ల, నడుము, మెడ తదితర నొప్పులతో బాధపడుతున్న వారికి పరీక్షలు చేశారు.

మజ్జిగ పంపిణీ

వరంగల్ చౌరస్తా : వరంల్ చౌరస్తాలో బాటసారులు, వాహనదారులకు ఊకల్ నాగ సుబ్రహ్మణ్యేశ్వర దేవాలయ, చింతలపల్లి భవానీ శంకర దేవాలయాల ప్రధాన అర్చకులు సముద్రాల సుదర్శన్ ఆచార్యులు జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవారం మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్, ఆర్యవైశ్య రాష్ట్ర నాయకులు బుద్ధా జగన్, బట్టల వార్తక సంఘం అధ్యక్షులు గుండా నమశివాయ, వ్యాపారులు పాల్గొన్నారు.

హనుమాన్ జయంతి వేడుకలు

హనుమాన్ జయంతి వేడుకలను పురస్కరించుకుని మంగళవారం నగరంలోని పలు ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు ప్రాంతాల్లో జెండావిష్కరణ గావించారు. జై హనుమాన్ అంటూ భక్తుల నినాదాలతో వీధులన్నీ మార్మోగిపోయాయి. ఎక్కడ చూసినా కాషాయమయంగా మారాయి. వీరహనుమాన్ జయంతి సందర్భంగా భజరంగ్‌దళ్, విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం హనుమాన్ విజయయాత్ర (శోభాయాత్ర) ఘనంగా ప్రారంభమైంది. హనుమాన్ శోభాయాత్రతో ఆలయాలు, నగర వీధులన్నీ భక్తులతో కిటకిటలాడాయి. ఛత్రపతి శివాజీ సేన ఆధ్వర్యంలో ద్విచక్ర వాహన ర్యాలీని నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్


మడికొండ : ర్యాలీగా వెళ్తున్న ఛత్రపతి శివాజీ సేన సభ్యులు


కాశిబుగ్గ : కాశీవిశ్వేశ్వరాలయంలో హనుమాన్ చాలీసా పారాయణం చేస్తున్న భక్తులు


ఖిలావరంగల్ : జెండాను ఆవిష్కరిస్తున్న శ్రీరాధ మనోహర్ దాస్, బీజేపీ నేతలు


హన్మకొండ : పూజలు చేస్తున్న వినయ్‌భాస్కర్


కాజీపేట రూరల్ : పూజలు చేస్తున్న భక్తులు


హన్మకొండ చౌరస్తా : ర్యాలీలో పాల్గొన్న హనుమాన్ భక్తులు


కాజీపేట : అన్నదానం చేస్తున్న అభినవ్ భాస్కర్

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ న్యాయవాదులు

హన్మకొండ చౌరస్తా: సీఎం రేవంత్‌రెడ్డి సభకు ముందు రోజు జిల్లా బీఆర్ఎస్ పార్టీకి షాక్ తగిలింది. బీఆర్ఎస్‌కు న్యాయపరమైన సలహాలు ఇస్తూ అండగా ఉన్న పలువురు న్యాయవాదులు మంగళవారం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. హనుమకొండ సర్క్యూట్ గెస్ట్‌హౌజ్ రోడ్‌లోని విశాల్‌భవన్‌లో బీఆర్ఎస్ లీగల్ సెల్ నాయకులకు ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో బీఆర్ఎస్ లీగల్ సెల్ నుంచి సెంట్రల్, స్టేట్ కమిటీ బార్ కౌన్సిల్ సభ్యుడు, జాతీయ మాదిగ న్యాయవాదుల ఫోరం చైర్మన్ జయాకర్, పార్టీ లీగల్ సెల్ విభాగం ఫౌండర్ నీల శ్రీధర్‌రావు, , అర్బన్ అధ్యక్షుడు సూరం నర్సింహాస్వామి, గణేష్, ప్రసాద్, సుధీర్, డేవిడ్‌రాజ్ కుమార్, జాన్ మొహమ్మద్, జయపాల్, ఆనంద్, మోహన్‌నాయక్, రమేష్, నరేందర్‌తో పాటు మరో 100 మంది కాంగ్రెస్‌లో చేరినట్లు నాయిని వెల్లడించారు. కార్యక్రమంలో వరంగల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ కావ్య, వరంగల్ డీసీసీ అధ్యక్షులు స్వర్ణ, కాంగ్రెస్ లీగల్ సెల్ నాయకులు జగన్మోహన్‌రెడ్డి, వెంకటరాజ్‌కుమార్, శ్రీనివాసరెడ్డి, రవి, మహాత్మ, పాల్గొన్నారు.


జయాకర్‌కు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

బీఆర్ఎస్, బీజేపీల నుంచి కాంగ్రెస్‌లో చేరిక

మడికొండ: గ్రేటర్‌పరిధిలోని 46వ డివిజన్ మడికొండ బుడిగ జంగాల కాలనీకి చెందిన 100 మంది మంగళవారం ఎమ్మెల్యే నాగరాజు క్యాంపు కార్యాలయంలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వస్కుల శంకర్, రవీందర్, లింగమూర్తి, రాజేందర్ వీరస్వామి, నాగరాజు, సదానందం, పాల్గొన్నారు.

హసన్‌పర్తి : 55వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రజిత, మాజీ కార్పొరేటర్ జక్కుల వెంకటేశ్వర్లు మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఏఐసీసీ సెక్రెటరీ రోహిత్‌చౌదరి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ కుమార్‌రావు, కార్యదర్శి సమ్మయ్య, ఉమ్మడి జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు వాసుదేవరెడ్డి, డివిజన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ప్రేమ్‌కుమార్, పాల్గొన్నారు.

కడియం కావ్యకే మాదిగల మద్దతు

హన్మకొండ: కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యకే మాదిగలు మద్దతు ఇస్తున్నారని మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షుడు రేగుంట సునీల్ మాదిగ అన్నారు. మంగళవారం హనుమకొండలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో కడియం శ్రీహరి పాత్రను ఎవరు తీసివేయలేరన్నారు. ఎస్సీ ఉప కులాల నుంచి రాజకీయంగా ఎదిగిన శ్రీహరి మాదిగ ఉద్యమానికి చేసిన సేవను మరిచిపోవద్దన్నారు. 2014లో మంద కృష్ణ మాదిగను ఓడించి మహాజన సోషలిస్టు పార్టీకి సమాధి కట్టిన అరూరి రమేశ్‌కు మద్దతు ఇవ్వడం మంద కృష్ణ మాదిగ చేసిన చారిత్రక తప్పిదమన్నారు. మాదిగల ఉద్యమంలో ఒక్క రోజు కూడా పాల్గొనని అరూరికి మాదిగల ఓట్లు అడిగే అర్హత లేదన్నారు. సమావేశంలో మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్లు జనార్దన్, కవ్వంపల్లి రవి, జిల్లా అధ్యక్షుడు సురేష్, నాయకులు రమేష్, పోషన్న, విజయ్, కుమార్, నరేందర్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న సునీల్ మాదిగ

సంక్షిప్త సమాచారం

విజేతలకు కప్ ప్రదానం



హన్మకొండ: కేసీఆర్ క్రికెట్ ఛాంపియన్ షిప్–2024 విజేతలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కప్, బహుమతులు ప్రదానం చేశారు. మంగళవారం హనుమకొండ బాలసముద్రంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో క్రికెట్ ఛాంపిషన్ షిప్ విజేతల బహుమతుల కార్యక్రమానికి కేటీఆర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రథమ స్థానంలో నిలిచిన 47వ డివిజన్ సంకు నర్సింగ్‌రావు టీంకు విన్నర్ కప్, బహుమతి అందజేశారు. ద్వితీయ స్థానంలో నిలిచిన 58వ డివిజన్ ఇమ్మడి లోహిత టీమ్‌కు రన్నర్ కప్, బహుమతి అందజేశారు.

విద్యార్థులకు ప్రగతిపత్రాల అందజేత

విద్యారణ్యపురి: హనుమకొండ జిల్లాలో ప్రభుత్వ, జిల్లా పరిషత్, ఎయిడెడ్, పాఠశాలల్లో మంగళవారం విద్యాసంవత్సరం చివరి పని రోజున విద్యార్థులకు ప్రగతిపత్రాలు అందజేశారు. ఈనెల 15 నుంచి ఎస్ఏ–2 పరీక్షలు నిర్వహించిన విషయం విధితమే. మూల్యాంకనం అనంతరం ఎడ్యూకేషన్ సైట్‌లో అప్‌లోడ్ చేసిన మార్కులకు సంబంధించిన ప్రగతిపత్రాలను డౌన్‌లోడు చేసి ఆయా విద్యార్థులకు హెచ్ఎంలు, ఉపాధ్యాయులు ప్రగతి పత్రాలను అందజేశారు. హసన్‌పర్తి మండలం వంగపహాడ్ ఎంపీపీఎస్‌ను జిల్లా విద్యాశాఖ క్వాలిటీ కో ఆర్డినేటర్ శ్రీనివాస్ సందర్శించారు. ఈ సందర్భంగా పేరెంట్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేసవి సెలవుల్లో విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా తల్లిదండ్రులు చూడాలని సూచించారు.

బహుజన రాజ్యాధికారం కోసం కృషి చేయాలి

కేయూ క్యాంపస్: బహుజన మహనీయుల ఆలోచనలతో ముందుకు వెళ్తూ బహుజన రాజ్యాధికారం కోసం కృషి చేయాలని ప్రముఖ బుద్ధిస్టు ఆర్ఎస్ ఆదిత్య అన్నారు. అంబేడ్కర్, మహాత్మా జ్యోతి రావుపూలే జయంతి సందర్భంగా ఇటీవల బీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస, పాటల పోటీల్లో విజేతలైన విద్యార్థులకు మంగళవారం యూనివర్సిటీలో రచయిత మహేష్‌తో కలిసి ఆదిత్య బహుమతులు ప్రదానం చేశారు.

ప్రభుత్వ భూములను పరిరక్షించాలి

హసన్‌పర్తి : ఎల్లాపురంలోని కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూములను పరిరక్షించాలని అంబేడ్కర్ యువజన సంఘం కోరింది. మంగళవారం స్థానిక డిప్యూటీ తహసీల్దార్‌కు మంగళవారం వినతిపత్రం అందించింది. ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ ఎల్లాపురంలోని సర్వే నంబర్ 246/1లో సుమారు 12.13 ఎకరాల భూమి ఉంది. ఇందులో 40 ఏళ్ల క్రితం చేపల ఉత్పత్తి కేంద్రం నిర్మించారు. ప్రస్తుతం ఆ కేంద్రం నిరుపయోగంగా మారడంతో కొంతమంది వ్యక్తులు ఆ ఉత్పత్తి కేంద్రాన్ని కబ్జా చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆక్రమించుకోవడమే కాకుండా అందులో వెలిసిన భవనాలు కూడా కూలగొట్టి చదును చేశారని వివరించారు. అలాగే అంగడి కోసం దానం చేసిన 4.20 ఎకరాల భూమిని కూడా కబ్జాకు గురైందన్నారు. కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన స్పందన లేదన్నారు.

జిల్లా యూత్ కార్యదర్శిగా మునేష్

హసన్‌పర్తి: ముదిరాజ్ మహాసభ అర్బన్ జిల్లా యూత్ కార్యదర్శిగా హసన్‌పర్తికి చెందిన పిట్టల మునేష్ నియమితులయ్యారు. తెలంగాణ ముదిరాజ్ మహాసభ వరంగల్ జిల్లా అధ్యక్షుడు బయ్య స్వామి నియామకపత్రాన్ని మంగళవారం అందించారు. తన నియామకానికి సహకరించిన అర్బన్ జిల్లా కార్యదర్శి పులి రజనీకాంత్, యూత్ అధ్యక్షుడు నవీన్‌లకు మునేష్ కృతజ్ఞతలు తెలిపారు.

కదిలిన గోవిందాద్రుడి రథచక్రాలు



వరంగల్ చౌరస్తా : గోవిందాద్రుడు రథచక్రాలు మంగళవారం వైభవంగా ఆలయ ఆవరణంలో కదిలాయి. బ్రహోత్మవాల్లో భాగంగా గోవిందరాజ స్వామి రథంపై కొలువుదీరి నగర పురవీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు మంగళహారతులతో ఎదురేగి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమాన్ని స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్, ఈఓ రత్నాకర్‌రెడ్డి ప్రారంభించారు. మూడు రోజుల పాటు పురవీధుల్లో ఊరేగింపు జరగనుంది. వరంగల్ కూరగాయల మార్కెట్ నుంచి ఆర్‌టీసీ బస్‌స్టేషన్, రైల్వేస్టేషన్, హెడ్ పోస్టాఫీస్, ఎస్‌బీఐ ప్రధానబ్రాంచ్, దుర్గేశ్వర స్వామి ఆలయం వరకు ర్యాలీ చేరుకుంది.

రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌ను విజయవంతం చేయాలి

కేయూ క్యాంపస్: ప్రగతిశీల ప్రజాస్వామిక విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) రాష్ట్ర స్థాయి జనరల్ కౌన్సిల్‌ను ఈనెల 27న భద్రాద్రి కొత్తగూడెంలో నిర్వహించనున్నట్లు పీడీఎస్‌యూ రాష్ట్రకోశాధికారి మొగిలి వెంకటరెడ్డి తెలిపారు. మంగళవారం కేయూలో దీనికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.

'విశ్వకర్మ'ద్వారా చేయూత

హన్మకొండ: కేంద్రంలోని మోదీ ప్రభుత్వం విశ్వకర్మ పథకం ద్వారా నాయీ బ్రాహ్మణులకు రూ.3 లక్షల రుణ సహాయం అందిస్తుందని బీజేపీ వరంగల్ లోక్‌సభ నియోజకవర్గ అభ్యర్థి ఆరూరి రమేష్ అన్నారు. మంగళవారం హనుమకొండ హంటర్ రోడ్డులోని బీజేపీ పార్లమెంట్ ఎన్నికల కార్యాలయంలో బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్‌ను హనుమకొండ నాయీ బ్రాహ్మణ సంఘం నాయకులు కలిసి సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

మే డే ఉత్సవాలను నిర్వహించాలి

న్యూశాయంపేట : మే డే ఉత్సవాలను ఘనంగా నిర్వహించాని ప్రతి మండల కేంద్రాల్లోని పని ప్రదేశాల్లో జెండావిష్కరణ చేయాలని ఏఐటీయూసీ హనుమకొండ జిల్లా సమితి అధ్యక్ష కార్యదర్శులు జక్కు రాజు, మేల్పుల సారంగపాణిలు పిలుపునిచ్చారు. మంగళవారం బాలసముద్రంలోని కార్యాలయంలో మే డే కు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు.

ఆలయ ప్రతిష్ఠాపన మహోత్సవం

హసన్‌పర్తి : 56వ డివిజన్ జవహర్‌కాలనీ రోడ్‌లోని సురేంద్రపురి కాలనీలో శ్రీగణపతి, సుబ్రహ్మణేశ్వర సహిత లలిత త్రిపుర సుందరీదేవి ఆలయ ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం శాంతి మంత్ర పఠనం, అవాహిత దేవతా పూజలు, హోమం, మహాస్నపనం, మూర్తిపతి, లోకపాల హోమాలు, దాన్యాధివాసం భక్తిశ్రద్ధలతో జరిగాయి.

శ్వేతార్కుడికి సప్తవర్ణ అభిషేకం

కాజీపేట: కాజీపేట 62వ డివిజన్ విష్ణుపురి కాలనీలో కొలువుదీరిన స్వయంభు శ్రీశ్వేతార్క మూల గణపతి దివ్యక్షేత్రంలో మంగళవారం రాత్రి సప్త వర్ణ అభిషేక పూజలు ఘనంగా జరిపించారు. హనుమాన్ విజయోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఆలయ వైదిక కార్యక్రమాల నిర్వాహకులు అయినవోలు రాధాకృష్ణ శర్మ ఆధ్వర్యంలో అర్చకులు అభిషేకాలు నిర్వహించారు.

మతోన్మాద విధానాలు అవలంబిస్తున్న కేంద్రం

హన్మకొండ: కేంద్ర ప్రభుత్వం మతోన్మాద, మనువాద, ఫాసిస్టు విధానాలు అవలంబిస్తుందని రాజ్యాంగ పరిరక్షణ జేఏసీ కన్వీనర్ డాక్టర్ ఎం.వెంగళరెడ్డి ఆరోపించారు. మంగళవారం హనుమకొండలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న మనువాద ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా రాజ్యాంగరక్షణ, ప్రజాస్వామ్యం, సెక్యులర్, ఫెడరల్ విధానాల పరిరక్షణకై ఈ నెల 25న సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

హిందూ ధర్మ పరిరక్షణకే ఐహెచ్ఆర్ఎస్‌వీ స్థాపన

హన్మకొండ: సనాతన హిందూ ధర్మ పరిరక్షణ, చెల్లెళ్ల ఆత్మ రక్షణ అనే లక్ష్యంతో ఇంటర్‌నేషనల్ హిందు రావణ సేనా వాహిణిని స్థాపిస్తున్నట్లు కో ఆర్డినేటర్ డాక్టర్ అరూరి సుధాకర్ తెలిపారు. మంగళవారం హనుమకొండలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన వి లేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నక్కలగుట్టలోని హరిత కాకతీయ హోటల్‌లో ఈ నెల 27న ఇంటర్‌నేషనల్ ఐహెచ్ఆర్ఎస్‌వీ ఆవిర్భావ సమావేశం నిర్వహిస్తున్నట్లు వివరించారు. భారత జాతీయ గీతంలోని ద్రావిడ భూమి ఆత్మ గౌరవం, సాంస్కృతిక పునరుజ్జీవనం కోసం ఈ సంస్థను స్థాపిస్తున్నామన్నారు. గౌతమ బుద్ధుడు, అశోక చక్రవిత, శ్రీరావణ ప్రజాపతి చారిత్రక మానవులుగా దేశ సౌభాగ్య సౌశీల్యాలను ప్రభావితం చేసి ప్రపంచంలోనే అగ్రభాగాన నిలిపారన్నారు. ఆవిర్భావ సభకు అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో బి.కిరణ్ కుమార్, రావణ్ మహారాజ్ పాల్గొన్నారు.

నైపుణ్యాలను పెంచుకోవాలి

కేయూ క్యాంపస్ : విద్యార్థినులు నైపుణ్యాలను పెంచుకోవాలని హనుమకొండలోని యూనివర్సిటీ మహిళా పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బీఎస్ఎల్ సౌజన్య కోరారు. కళాశాలలో కార్పొరేట్ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు మ్యాజికబ్ బస్సు ఇండియా ఫౌండేషన్ సహకారంతో శిక్షణా తగతులు మంగళవారం ప్రారంభించి మాట్లాడారు. అనంతరం జాబ్‌మేళాను నిర్వహించ నున్నామని తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ జి.మధుశ్రీ, డాక్టర్ కె కవిత, ఎల్.సుజాత, టి.అన్నపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

హన్మకొండ చౌరస్తా : మే 13న జరిగే లోక్‌సభ ఎన్నికల్లో యువత ఓటుకు వినియోగించుకోవాలని సామాజికవేత్త శ్రీనివాస్ సూచించారు. హనుమకొండలోని జిల్లా గ్రంథాలయంలో మంగళవారం ఉద్యోగార్థులు, పాఠకులకు ఓటు హక్కు ప్రాధాన్యతను వివరించారు. యువత ఓటు వేయడంతో పాటు ప్రతి పౌరుడితో వేయించాలని కోరారు.


ప్లకార్డులు ప్రదర్శిస్తున్న శ్రీనివాస్, విద్యార్థులు

పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి

కాజీపేట రూరల్ : రైల్వే పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయనున్నట్లు ఆల్ ఇండియా రైల్వే రిటైర్డ్ రైల్వే మెన్స్ ఫెడరేషన్ (ఏఐఆర్ఆర్ఎఫ్) నేషనల్ ప్రెసిడెంట్ సాగరం శ్రీధర్ తమ పెన్షనర్లతో చెప్పినట్లు మంగళవారం కాజీపేట రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కె.సంగమయ్య తెలిపారు. కాజీపేటలో త్వరలో ప్రారంభించనున్న స్థానిక రైల్వే ఏఐఆర్ఆర్ఎఫ్ నూతన కార్యాలయాన్ని సోమవారం సందర్శించిన అనంతరం శ్రీధర్ స్థానిక రైల్వే పెన్షనర్స్ నాయకులతో సమావేశమై మాట్లాడుతూ కాజీపేట రైల్వే ఆస్పత్రి ప్రాంగణంలో నిర్మించిన సబ్‌డివిజన్ ఆసుపత్రి పేరుకే గానీ అందులో కావల్సిన వైద్య సదుపాయాలు, సౌకర్యాలు లేవన్నారు. పాత పెన్షన్ స్కీంను వెంటనే అమలు చేయాలి. ఆ దిశగా త్వరలో కార్యాచరణ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాజీపేట రైల్వే పెన్షనర్ల సంఘం అధ్యక్ష కార్యదర్శులు కె.సంగమయ్య, కేవీ రావు, ట్రెజరర్ కె.ఐలయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ బి.యాదయ్య, డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు జి.ఎస్,బాబురావు, పి.వెంకటేశ్వర్లు, ట్రెజరర్ నాయుడు, పెన్షనర్స్ నాయకులు ఎండీ.జాహంగీర్, సీహెచ్.కొమ్మాలు, బి.వెంకటేశ్వర్లు, డి.రాజేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

రైలుకింద పడి యువకుడి ఆత్మహత్య

కాశిబుగ్గ : గుర్తుతెలియని రైలు కింద పడి ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన వరంగల్ కాజీపేట రైల్వే స్టేషన్ల మధ్య హెచ్‌పీ పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న రైల్వే ట్రాక్‌పై మంగళవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. జీఆర్పీ సీఐ నరేష్ తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలోని పోచమ్మమైదాన్‌కు చెందిన మహమ్మద్ ఇమ్రాన్(22) బైక్ మెకానిక్‌గా పని చేస్తున్నాడు. ఇ తను గత కొంత కాలంగా మానసికపరమైన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు. సోమవారం రాత్రి 10.30 గంటల సమయంలో బయటకు వెళ్తున్నానని ఇంట్లో చెప్పి బయటకు వచ్చి రైలుకింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రాత్రి నుంచి తల్లిదండ్రులు వెతికినా ఆచూకీ లభించలేదు. ఉదయం వాట్సాప్‌లలో సమాచారం తెలుసుకున్న బంధువులు జీఆర్పీ స్టేషన్‌కు వచ్చి గుర్తించారు. డిప్యూటీ ఎస్ఎస్ ఫిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ సుదర్శన్ కేసు నమోదు చేసి మృతదేహానికి పోస్ట్‌మార్టం నిర్వహించి మృతుని తండ్రి అబ్దుల్ ఘనీకి అప్పగించామని సీఐ పేర్కొన్నారు.

ఏడుగురు దొంగల అరెస్ట్



హసన్‌పర్తి : వివిధ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఆయా గ్రామాల్లో దొంగతనాలకు పాల్పడుతున్న ఏడుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు.వారి నుంచి కాపర్‌వైర్, బైక్ టాన్స్‌ఫార్మర్ల నుంచి కాపర్ వైరు, ఆటో, బైక్‌ను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ సురేష్ తెలిపారు. హన్మకొండ–కరీంనగర్ ప్రధాన రహదారిలోని బాహుపేట క్రాస్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో ఓ ఆటో పోలీసులను గమనించి ముందుకు సాగింది. దీంతో పోలీసులు వెంబడించి ఆ ఆటోను పట్టుకున్నారు. ఆటోలో ఉన్న నలుగురు, వెనుక బైక్‌పై వస్తున్న ముగ్గురిని అదుపులోకి తీసుకుని విచారించారు. వారి వద్ద విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లలో ఉండే కాపర్ వైర్‌తో పాటు ఇనుప సామగ్రి లభ్యమైంది. పోలీసులు తమదైన శైలిలో విచారించారు. నిందితులు నేరాన్ని అంగీకరించారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ధ్వంసం చేసి..

ఎల్కతుర్తి పోలీస్‌పరిధిలో ఐదు ట్రాన్స్‌ఫార్మర్లు ధ్వంసం చేసి కాపర్‌వైర్‌ను ఎత్తుకెళ్లినట్లు నిందితులు అంగీకరించారని సీఐ సురేష్ తెలిపారు. కమలాపూర్ పరిధిలో మూడు ట్రాన్స్‌ఫార్మర్ల నుంచి కాపర్‌వైరు, హసన్‌పర్తి పోలీస్‌స్టేషన్‌పరిధిలో విద్యుత్ మోటార్లు, ఇనుప సామగ్రి, కాకతీయ యూనివర్సిటీ పోలీస్‌స్టేషన్ పరిధిలో రెండు ట్రాన్స్‌ఫార్మర్ల నుంచి కాపర్‌వైరు, ఇనుపసామాను దొంగతనం చేసినట్లు వారు ఒప్పుకున్నారు. దొంగతనాలకు పాల్పడిన ఏడుగురు నగరంలోని పురిగుట్టకు చెందిన భూక్య రమేష్, బోడ రాజేందర్, వాంకుడోత్ రాజ్‌కుమార్, గోపగాని ప్రశాంత్, అంబి సురేష్, భూక్య నరేష్, బోడ వినోద్‌కుమార్‌లను అరెస్టు చేసినట్లు సీఐ తెలిపారు.

సీపీ అభినందనలు

దొంగలను పట్టుకోవడంలో ప్రతిభ చూపిన కాజీపేట ఏసీపీ తిరుమల్, పోలీస్‌ఇన్‌స్పెక్టర్ సురేష్, ఎస్సై రాజు, కానిస్టేబుల్ క్రాంత, ఏఏఓ సల్మాన్‌పాషాలను సీపీ అభినందించారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

కాజీపేట రూరల్ : కాజీపేట జీఆర్‌పీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కాజీపేట–పెండ్యాల రైల్వే స్టేషన్ల మధ్య మంగళవారం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని పోలీసులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. జీఆర్‌పీ హెడ్‌కానిస్టేబుల్ ఎస్.సాయిప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. రైల్వే అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు.. గుర్తుతెలియని సుమారు 40 ఏళ్ల వయస్సు ఉన్న వ్యక్తి రైళ్లో ప్రయాణిస్తూ ప్రమాదవశాత్తు రైళ్లో నుంచి రైలుపట్టాల పక్కన ఉన్న చెట్ల పొదల్లో పడి మృతిచెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వరంగల్ ఎంజీఎం మార్చురికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ తెలిపారు.

జాగ్రత్తలతోనే సురక్షిత ప్రయాణం

● ట్రాన్స్‌పోర్ట్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ శ్రీనివాస్ పుప్పాల

కాజీపేట అర్బన్ : రోడ్డుపై ప్రయాణ సమయంలో జాగ్రత్తలు పాటించాలని, తద్వారా సురక్షిత ప్రయాణంతో గమ్యాన్ని చేరుకుంటామని ట్రాన్స్‌పోర్ట్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ శ్రీనివాస్ పుప్పాల తెలిపారు. నిట్ వరంగల్‌లోని సెమినార్ హాల్‌లో మంగళవారం నిట్ ఎంటెక్ ట్రాన్స్‌పోర్ట్ ఇంజనీరింగ్ విద్యార్థులకు ఆయన రోడ్డు భద్రతపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. రోడ్డుపై జరుగుతున్న ప్రమాదాల నివారణకు మోటర్ వెహికిల్ డ్రైవింగ్ రెగ్యూలేషన్ –2017 యాక్ట్‌పై, ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్డుపై ఏర్పాటు చేసిన భద్రత లేన్ మార్క్స్‌పై ,ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన తప్పకుండా కలిగి ఉండాలని అన్నారు. కార్యక్రమంలో నిట్ ప్రొఫెసర్లు సీఎస్ఆర్‌కే ప్రసాద్, రవిశంకర్, కిషోర్ బాబు , మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

ముగిసిన కంటి పరీక్షల శిబిరం



ఎంజీఎం : 'సమగ్ర పాఠశాల విద్యార్థుల కంటి పరీక్షల పథకం'లో భాగంగా జాతీయ అంధత్వ నివారణ సంస్థ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సమన్వయంతో జిల్లాలోని తెలంగాణ రెసిడెన్షియల్, బీసీ, ట్రైబల్ వెల్ఫేర్, మైనార్టీ, కస్తూర్బా రెసిడెన్షియల్ స్కూళ్లలోని విద్యార్థులకు ఈనెల 8 నుంచి చేపట్టిన మొదటి దశ కంటి పరీక్షలు మంగళవారం ముగిసినట్లు డీఎంహెచ్ఓ డాక్టర్ బి.సాంబశివరావు తెలిపారు. మొదటి దశ పరీక్షలల్లో భాగంగా జిల్లాలోని 33 పాఠశాల్లోని 12,120 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఇందులో 1137 మంది విద్యార్థులకు దృష్టి లోపం కారణంగా కళ్లద్దాలు సిఫారసు చేయడం జరిగిందన్నారు. జిల్లా ఇన్‌చార్జ్ ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ఇఫ్తాకర్ అహ్మద్, పారా మెడికల్ ఆప్తాలమిక్ అధికారులు జి.రవీందర్‌రెడ్డి, మల్లారెడ్డి పాల్గొన్నారు.